రాగం :

తాళం :

రచన : కీ॥శే॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి

సంగీతం : పాలగుమ్మి విశ్వనాథం

గానం : డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ
శ్రీరంగం గోపాలరత్నం

# 30. శివ శివ శివ అనరాదా

ప॥ శివ శివ శివ అనరాదా - శివనామము చేదా

శివపాదము మీద - నీ శిరసు నుంచరాదా

భవసాగర మీద - దుర్భర వేదన ఏదా ॥శివ॥

చ॥1 కరుణాళుడు కాదా ప్రభు - చరణ ధూళి పడరాదా

హరహరహర అంటే మన - కరవు తీరిపోదా ॥శివ॥

చ॥2 కరి పురుగు పాము బోయ - మొరలిడగా వినలేదా

కైలాసం దిగి వచ్చి - కైవల్యం యిడలేదా

మదనాంతకు మీద - నీ మనసెన్నడు పోదా

మమకారపు తెర స్వామిని - మనసారా కననీదా ॥శివ॥